Regd No. H. 40 M. 3813

వెల ఒక అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౩ విక్రమ సం॥ ఆశ్వీయుజ బ॥ ౧ (౧౬-౧౦-౧౯౪౧ ఈ.) గురువారము సంచిక ౮౮

★ బాల్కను ప్రాంతములో అగమ్యగోచరపరిస్థితి ★

★ బర్మారోడ్డుపై జపాను బాంబులు ★

బాల్కను ప్రాంతములో అగమ్యగోచర పరిస్థితి

రుమేనియాలో నాజీఅధికారము స్థిరపడుచుండుట!

బాల్కను ప్రాంతములో మెంత్రముమీద పరిస్థితి అగమ్యగోచరముగనున్నది. రుమేనియాలో జర్మనుసేనలు ప్రవేశించిన సంగతిమాత్రము తెలిసినదిగాని రుమేనియాను జర్మనులు ఫ్రాన్సు వలెనే ఆక్రమించుకొనుచున్నారా యను సంగతి నిర్ధారణగా చెప్పుటకు కష్టముగానున్నది. ఇది ఇట్లుండగానే బల్గేరియా, గ్రీసులపై నాజీలఒత్తిడి చేయబడుచున్నట్లు వదంతులు లేచినవి. బల్గేరియా, గ్రీసు, టర్కీలుకూడ జర్మనీనాజీలచేతను, దావాద్యుపాయములకు లోబడి వశపడకుండుటకై బ్రిటిషువారి ప్రతినిధులుకూడ తంత్రములను చేయుచున్నట్లే కవబడుచున్నది. ఈ తంత్రములలో రష్యాను జర్మనీకి వ్యతిరేకముగా చేయుటకు పశ్చాగము ఒకసాధనముగా నున్నట్లు కనిపించును. రుమేనియాలో జర్మనుసేనలు రష్యావారు ఆక్రమించుకొనిన బెసరేబియాకును రుమేనియాకును మధ్యసరిహద్దువద్దకు చేరినవికదా! జర్మను సేనలు ఇట్లురష్యావారి సరిహద్దువరకు వచ్చియుండుటవల్ల ముందుకష్టమగునని రష్యావారు భయపడవచ్చును. ఈభయము సాధారణముగ లేని కొని రష్యావిషయంలో బ్రిటిషుప్రతినిధుల తంత్రములు సాగించబడుచున్నట్లు తోచును. కాని ఇప్పటిలో రష్యాజర్మనీలకు సంఘర్షణ కలిగెటట్లు గట్టినూచన లేవిగాని లేవు.

రుమేనియా

రుమేనియాలో జర్మను సేనలు ప్రవేశించిన తర్వాత అక్కడి బ్రిటిషుప్రజలు లేచిపోవసాగిరి. వారితోకూడ అక్కడి పోలుజాతీయులుకూడ లేచిపోవసాగిరి ఇట్లులేచిపోవువారిని సోదా చేయకఅనివదిలేరు. లేచిపోయినవారలు కొందరు బల్గేరియాకును, కొందరు యుగోస్లావియాకును, కొందరు గ్రీసుకును పోయిరి.

ఇట్లు లేచివచ్చినవారలు రుమేనియాలోనిస్థితి ఇప్పుడు జర్మనులాక్రమించిన ఫ్రాన్సు, పోలెండు మున్నగుదేశాలలోని స్థితివలెనే యున్నది. గొప్పగొప్ప పోలీసుఅధికారులు అరెస్టుచేయబడిరట. వారలలోపూర్వము పోలీసుప్రభుత్వ విదేశాంగమంత్రిగనుండిన కల్నల్ బెకుగా రారట.

రుమేనియాలో ఒకసంవత్సరమునుండి వస్తువులధరలు విపరీతముగ హెచ్చుటచే గోల ఎక్కువగానున్నది. రొట్టె, మున్నగు వస్తువులధరలు రెండింతలును, బట్టలధరలు మూడింతలును, కూరగాయలధరలు నాల్గింతలును హెచ్చినవి. ఈగోలను శాంతింపజేయుటకై ప్రభుత్వమువారు నిజముగా సొంతవారికై కొన్నిడివారికి మాత్రమే పదార్థములనుఅమ్మెడి స్టోరులను ఏర్పాటుచేయుదమనిరని ప్రకటించినారు. ఎంత విపరీతముగ పరిపాలితదేశములోకూడ ధరలు హెచ్చలేదు భారతదేశములో పూర్వ యుద్ధములో దానాపు ధరలంతమాత్రమే హెచ్చుదల వచ్చినది. మరి రుమేనియాలో ఇంత విపరీతము హెచ్చినను ప్రజ్ఞ ఉదయింపకపోను. రుమేనియాలో సరకులన్నిటిని జర్మనులు తమ అవసరమునకై తీసికొనిపోవుచుండుటవలన. రుమేనియా జనులకు ఉన్న పదార్థములు చాలక వాటిధరలు హెచ్చియుండవచ్చునేమో. ప్రపంచము జర్మనుసేనలు ఆహారపదార్థములనుమాత్రము పంపించుచున్నారు. జర్మనీనుండి ..... రుమేనియాలో రానున్నారట.

ఇంతేకాక జర్మనులు రుమేనియాలోనికి ఎందుకొచ్చిరన్నది ఒకనమ్మకము ..... రుమేనియాలోని పెట్రోలు బావులను జర్మనువారిసేనలకు కావలసియున్నదట, ఈ పెట్రోలును జర్మనీకిపంపించుటకై ౧౭-౦౦౦ ప్రయాణీకుల రైలుబండ్లను రద్దుచేసి సామానుబండ్లుమాత్రమే నడుపుటకై జర్మనీనాజీలు ఒత్తిడిచేసి ఈకోరికను సఫలపరచుకొని యున్నారు. యుగోస్లావు సరిహద్దులో అనేకమైన ప్రయాణీకుల బండ్లనుకూడ జర్మనీవారు రద్దుచేయించినారు.

రుమేనియాలో ఐరన్ గార్డులు అక్కడి నాజీలనిఅందురు. కానివారికిపైకి నాజీలకనుకూలత రానా బోధపడుటలేదు. రుమేనియాలో పూర్వ ప్రభుత్వవిధానమునంతయు తలక్రిందుచేసి ఐరన్ గార్డు పార్టీయొక్క టియే రాజ్య పాలనాధికారముగ లిగియుండునట్లు చేయుటకై, వారెంతో ఆందోళనచేసి గెలుపొందిరి. కాని రుమేనియా నుండి ట్రాన్సిల్వేనియాను హంగరీకి జర్మనీ ఇటలీలుఇప్పించిన సమయములో ఐరన్ గార్డులు ఆచర్యను వినుగుకొనినట్లు వార్తలువచ్చియుండెను. మరలఇపుడు రుమేనియాను జర్మను సేన లాక్రమించుకొను విషయములో కూడ ఐరన్ గార్డులు అందరుగాకున్నను కొందరైనను ప్రతికూలురైయున్నట్లు కనపడుచున్నది. అట్టికొందరికిక్కడ ఐరన్ గార్డులు ద్వేషించుచున్నట్లు వార్తలువచ్చినవి. తిరిగి రుమేనియాకు ట్రాన్సిల్వేనియాను చేర్చుటకై ఏర్పడిన సంఘములో చేరవలెనని ఈప్రతికూలురైన ఐరన్ గార్డులు ప్రచారముచేయుచున్నారు ఐరన్ గార్డులు ద్రోహులని ప్రచారముచేయు ఒకరహస్యపురేడియో బుఖారెస్టులో బయలుదేరినది. దానిని కనిపెట్టుటకై పోలీసులు శ్రమపడుచున్నారు ట్రాన్సిల్వేనియాలో, ఇప్పుడధికారమందున్న రుమేనియా ప్రభుత్వమును, జర్మనులనుకూడ దూషించుపత్రములు ప్రతిరాత్రియు పంచబడుచున్నవి

రుమేనియాజనులను భయపెట్టుటకై నాజీలు జర్మను బాంబులవిమానాలు అక్టోబరు ౧౨వతేదిన బుఖారెస్టునగరముపై ఇంగ్లీషువని అనుకులవుట్లు తిరిగినట ..... విమానాలు బ్రిటిషువారికొ ..... అతివేగముగాలేచి ..... రుమేనియాప్రజలకు విమానాలదాడు ..... మార్గములు నేర్పబడుచున్నవి

ప్రజల - ప్రభుత్వం

ప్రభుత్వమన నేమి?

నేటి ప్రభుత్వవిధానమెద్ది?

ప్రభుత్వములో ప్రజలస్థానము

ప్రజల కర్తవ్యం

జర్మనీకి రష్యా లేఖలు

రష్యావిదేశాంగ మంత్రి మొలటోవుగారు అక్టోబరు ౧౪వతేదిరాత్రి రష్యాలోని జపాను, టర్కీ, చైనా, జర్మనుప్రభుత్వాల రాయబారులతో సంభాషించిరి. రష్యావారు జర్మనీకి రెండులేఖలుపంపినారు అందొకదానిలో యూరపు ఆగ్నేయప్రాంతమున జర్మనీ ఆర్థికముగ పలుకుబడి కలిగియుండుటకు రష్యా ఆక్షేపించ పన్నను, రాజకీయముగ బలము కలిగియుండుటకు రష్యాఅంగీకరించజాలదని హెచ్చరికచేయబడినది. అందుకుజర్మనీ సమాధానము పంపుచు ఆర్థికమైనపలుకుబడికి బ్రిటిషువారి దాడివలనదెబ్బతగిలేటట్లుకనపడినందువలన కొన్ని సైనికచర్యలనుకూడ అవలంబించవలసివచ్చెనని చెప్పబడినది. రెండవలేఖలో జర్మనీసేనలు నిజముగా రుమేనియాలోకిఎందుకు ప్రవేశించినవని అడుగుటయేగాక, కొందరు రుమేనియనులును, హంగేరియనులును జర్మనీతోకలిసి రష్యాపై యుద్ధముచేయనున్నట్లు గలవదంతులనుగురించి ఏమి చెప్పెదరనికూడ ప్రశ్నవేయబడినది. అందుకు జర్మనీవారు రుమేనియాలోదమసేనలను చేర్చుట ..... పరులపైదాడికొరకుగాదని చెప్పినారు. అయినను రష్యావారు బెసరేబియాలో సైనికరక్షణలనెక్కువగా ఏర్పాటుచేయుచున్నారు. అందువల్లజర్మనీవారు రష్యాతోమైత్రివిచ్ఛేదముకాకుండుటకై ఎన్నెన్నో సాధనములనవలంబించుచున్నారు. జర్మనీవిదేశాంగమంత్రి రిబ్బన్ట్రాపుగారు రష్యాకుపోయి రష్యావారిని జర్మనీ-ఇటలీ-జపానులఒడంబడిక పక్షమునచేర్చుకొనుటకై యత్నించవచ్చునని కొనుచున్నారు. ఇపుడుమాస్కోకు వచ్చారెఅను జర్మను వాణిజ్యనిపుణుడుపోయియున్నాడు, ఇంకొకవైపు అమెరికావారు రష్యాను బ్రిటనుపక్షమునకు త్రిప్పుకొనజూచుచున్నారు. రష్యాకుయుద్ధసాధనములను ఎగుమతిచేయుటకును, రష్యాఓడలలో ..... సామానులను ..... పెట్రోలు ..... అమెరికావారు అంగీకరించినట్లు తెలియుచున్నది.

బ్రిటిషువారుదర్ద్యాలనుగీకదీయుటకైజాగ్రత్తగానేయున్నట్లుతోచును ..... రుమేనియాలొంగిపోయిన తర్వాత టర్కీ, బల్గేరియా, గ్రీసు అవైపుకుతిరిగినారు. ..... బల్గేరియాలో బ్రిటిషురాయబారి రెండాల్ గారు టర్కీలో బ్రిటిషురాయబారియగు సర్ హ్యూనాచ్బుల్ హ్యూగెసన్ గారితో మాట్లాడుటకై అక్టోబరు ౧౩వతేదిన టర్కీలోని ఇస్తాంబుల్ పట్టణముచేరినారు బహుశావారు ..... బాల్కను ప్రాంతమును జర్మనీవారు ఆక్రమించు ..... ఎట్టినిశ్చయకొందమనది తెలుపుట వచ్చియుండును. బల్గేరియాలో ..... జర్మను ..... టర్కీ విదేశాంగమంత్రి ..... గారితో .....

బర్మారోడ్డుపై జపానుబాంబులు

ఇండోచైనానుండి జపానులుకదలుట

అక్టోబరు ౧౮వతేదిరాత్రి బర్మారోడ్డుబంధనము తొలగింపబడినతర్వాత, ఇండోచైనాలో జపానువారు క్రొత్తగాఏర్పాటుచేసికొనియున్న విమానాశ్రయాలనుండి విమానాలనేకములు అక్టోబరు ౧౮వతేదిన బర్మారోడ్డులో చైనావారికి సంబంధించిన భాగముపై బాంబులువేసినవి. ఇండోచైనాకును చైనాలోనియూనాను రాష్ట్రమునకును మధ్యనున్న సరిహద్దువద్ద మెకాంగ్ వంతెన పాడుచేయబడెను ఈదాడిలో ..... విమానాలు ..... రోడ్డుచివర నుండు ..... వద్ద ..... ఇండోచైనా రైలు మార్గములనుండు ..... బాంబులు వేయబడెను. అక్టోబరు ౧౬వతేదిన వాన్చాన్, మకాంగులపై జపానువిమానాలుబాంబులువేసెను ౧౭వతేది మరలబర్మారోడ్డుపై చైనావారి భాగముజపానువిమానాలదాడులకు గురియయ్యెను యూనాను-ఇండోచైనాల సరిహద్దువద్ద వంతెనలుదెబ్బతినెను.

ఇండోచైనాలోనుండి జపానుసేనలు చైనాలోనియూనాను రాష్ట్రపువైపు ..... నున్నవి ..... లాంగ్సన్, డాంగ్డాంగ్ గులవద్ద ..... చైనాలోని క్వాంగ్సి రాష్ట్రమువైపు పోవుచున్నవి ఈసేనలు ఎక్కడికి పోవుచున్నవో తెలియదు. ఫ్రెంచిఇండోచైనా సరిహద్దు ..... సేనలు పోరాడుచున్నవి.

చైనావారును జపానువారుఇదివరకుపట్టుకొనియుండిన ప్రదేశాలను తిరిగిపట్టుకొనుచున్నారు చేకియాంగ్ రాష్ట్రములోనిమాచినుండియు కియాంగ్సులోనిండి ..... గ్రీసుపైకూడ జర్మని, ఇటలీలు ఒత్తిడిచేయుచున్నవి

సిరాష్ట్రంలోని ఫెంగ్సిన్ నుండియు, అనిదక్షిణమునుండు వాన్లింగునుండియు జపానుసేనలు తరిమివేయబడినవి.

రాయబారాలు

చైనాలోని ఫ్రెంచిరాయబారి ఇండోచైనాకుపోయిమాట్లాడివచ్చిరి. ఇండోచైనానుండితమకు అత్యవసరములైన వస్తువులను తెప్పించుకొనుటకై జపానువారు ఒకఒడంబడికను చేసుకొనుటకై కొందరు రాయబారులను జపానుప్రభుత్వమువారు మాత్సువోకాగారి నాయకత్వమున ఇండోచైనాకుపంపనారు

అమెరికావారు జపానువిమానాలకు కావలసిన శ్రేష్ఠమైన పెట్రోలును దిగుమతిచేయరాదని తమదేశమువారిని నిషేధించిరికదా! ఆ పెట్రోలును హాలెండువారి ఈస్టిండీస్ దీవులనుండి సంపాదించుకొనుటకై జపానువారు రాయబారమును తమప్రతినిధులద్వారా జరుపుచుండిరి. ఇపుడుఇంకను ఒడంబడిక కుదినట్లునిశ్చితముగా తెలియలేదు కానిఈస్టిండీస్ దీవులపెట్రోలంతయు బ్రిటిషు ..... ఇదివరకే ఏర్పాటుజరిగియున్నదనివార్తగలదు ..... జపానుకుదొరకదట

చైనాకు అమెరికావారు మరి ..... అప్పిచ్చువిషయము ఆలోచనలోనున్నది.

సెనార్ సూనర్ గారు.

సెనార్ సూనర్ గారు స్పెయిను దేశీయాంగమంత్రి. వీరిటీవల హిట్లరు,ముసోలినీలతో మాట్లాడివచ్చియుండిరి. ఇపుడు విదేశాంగమంత్రిగా నియోగించినారు. ఈఉద్యోగాన్ని స్వీకరించినవెంటనే అక్టోబరు ౧౮వ తేదినాడు ఉపన్యాసిం

చుచు సూనర్ గారు ఫలాంగ్ యుక్సిరియల్ (ఫలాంగ్ సంస్థయొక్క విదేశీయశాఖ,) ఇకపైన స్పెయినురాజ్యము విదేశీయులతో చేయుతంత్రములలో చాలపలుకుబడికలిగి యుండగలదనియు, స్పెయిను ప్రపంచ పరిస్థితులను ప్రతినిమిషము గమనించుచు తనపరిస్థితులను బాగుచేసికొనుటకై యత్నించు చుండవలెననియు చెప్పిరి. స్పెయినుయొక్క పూర్వపు ప్రజాస్వామిక వ్యవస్థను అభిమానించువారు అనేకులు ప్రాంకోవిజయముతర్వాత ఫ్రాన్సులో తలదాచుకొనిరి వారిని జర్మనుఅధికారులు నానా బాధలుపెట్టగలరని భయముగానున్నది. ఈవిధముగా ..... ము స్పెయినుకు సంకష్టపరిస్థితి ..... జర్మనీకి అంపుగాలోరు.

హంగరీలో శత్రువుల కుట్రలు

..... పరిశ్రమలలో సమ్మెలువ్యాపించుచున్నవి ..... యుద్ధంచేయగలుగు హెచ్చినవి ..... హెచ్చించవలెనని కోరిరి. ప్రభుత్వమువారు కొంత హెచ్చించుటకు సిద్ధపడిరి ..... ఈఆందోళన శత్రువుల ..... అల్లరులులేపుటకై చేయుచున్నారు ..... ప్రభుత్వమువారికనిపించినది ..... మెలగుచున్నారు

ఈరాజు ప్రభుత్వమువారు తమసేనలను ..... సంసిద్ధముచేయుచున్నారు.

జిల్లాలు

కృతజ్ఞత

కోరుట్ల, అక్టోబరు

శ్రీమాన్ గుంటుపల్లి సుబ్బయ్యపంతులు (యువకశిరోమణిగారికి—

ఆర్యా! వందనములు. తాము పద్మశాలి అక్టోబర్ (౧౦)వసంచికలో “యువకు లకర్తవ్యమ”అను శీర్షికతో సంఘాభిమానులను ప్రోత్సహించుచు ప్రచురపరచిన వ్యాసమునుజూచి చాలాసంతోషమైనది. ఈకాలము ప్రశంసలతో ప్రోత్సహించునది కాదు. కార్యదీక్ష అంకితమతాభిమానము సంఘమునందలి లోటుపాటులను సంస్కరించి వారిని కార్యోన్ముఖుల గావించుటయే ప్రధాన కర్తవ్యము మా సంఘమును ఆదర్శప్రాయముగానెంచి ఘనమైన ప్రశంస నొసరించి నైజాంరాష్ట్రమందు ప్రథమగణ్యము గా నొనరించినందుకు కృతజ్ఞతాభివందన వందనము ల నసమర్పించుచున్నాము.

ఇట్లు
పద్మశాలి యువజనసంఘము
కార్యదర్శి.

ఆర్యసమాజము

పర్కాల అక్టోబరు 3

విక్రమనామసంవత్సర ఆశ్వయుజశు౫ శనివారమునాడు ఆర్యసమాజ ఉపదేశకులగు పండిత కేశవార్యగారును. మరియు పండిత జయదేవజి విద్యాలంకారు (గురుకుల్ కాంగ్రే)గారును దయచేసిరి! వైదికధర్మమును గురించి గొప్ప వ్యాఖ్యానముచేసిరి! ఆశ్వజశు ౯ ఆదివారమునాడు ఆర్యసమాజభవనమందు హవనము చేయబడెను నలుగురుబాలురు యజ్ఞోపవీతధారణచేసిరి. సమాజభవనము పనులచే క్రిక్కిరిసిపోయెను, పండితులు గొప్పగొప్పవిషయములు బోధించిరి

ఇట్లు
కేశవరెడ్డి
మంత్రి ఆర్యసమాజము.

నిజాంరాష్ట్ర ఆంధ్రగ్రంథాలయ సంఘపు

వరంగల్లు జిల్లాసంఘము

హనుమకొండ, ౧౮-౧౦-౪౦

హనుమకొండ శ్రీరాజరాజనరేంద్రభాషానిలయము యొక్క వార్షికోత్సవసందర్భమున సమావేశమైన యితర గ్రంథాలయ ప్రతినిధులతో ౧౮-౧౦-౪౦తేది శుక్రవారం మధ్యాహ్నం ౧ గంటకు “ఓరుగల్లుజిల్లాసంఘము” స్థాపింపబడినది.

౧. శ్రీ పటేల్ రంగారావువకీలుగారు, అధ్యక్షులు.
౨. కిమామీరాయణగ్రీవాచార్యులుగారు, కార్యదర్శి

వారి వల్లునసభ్యులలో ఎన్నికలు జరిగెను

ఈసంఘము “నిజాంరాష్ట్ర ఆంధ్రగ్రంథాలయసంఘ” ఆదేశములననుసరించి పనిచేయుచుండును.

ఇట్లు
పండిత రామానుజస్వామి

గద్వాలకొత్తవార్తలు

౧౫౦౦౦రూ. భూరివిరాళము

దయ్యాలు దొరకుట

(స్వ. వి.)

అవిజపుల్లయ్యగారి దాతృత్వము సర్వులు ఎరిగినవియే. మొన్న మొన్ననే వారు గద్వాలయందలి ప్రసవాలయానికి ౧౦౦౦౦ రూపాయీల విరాళమునొసంగిధన్యులైరి. యిప్పుడు మళ్ళి వారె గద్వాలలో “అవిజపుల్లయ్య హైస్కూలు” కట్టుటకై ౧౫౦౦౦రూపాయీల నొసంగుటకు వాగ్దత్తముచేసినారు. అందుకొరకై శ్రీమహారాణీ ఆదిలక్ష్మీదేవమ్మ బహద్దూరువారు ఆశ్వీ౭ శుద్ధద్వాదశినాడు హైస్కూలుభవనమునకై శంఖుస్థాపన స్వహస్తములతోచేసిరి. ఆసమయమునను గద్వాలప్రముఖులు చాలామంది వచ్చియుండిరి. శ్రీ అవిజ పుల్లయ్యగారి ఔదార్యమును ఎక్కువగా కొనియాడిరి.

బాలికల పాఠశాల

గద్వాలలో బాలురకు హైస్కూలు ఉండు గాని బాలికలకు సర్కారుపాఠశాలలేకుండెను. యిప్పుడునచ్చిన తాలూకాదారుగారైన ఫాయక్ మహస్సేన్ గారు ఈ లోపమునుగూడదీర్చి ధన్యులైరి. ఈసంవత్సరము ఆదాయివ్యయపట్టికలో ఈ పాఠశాల నిమిత్తమై ౨౦౦౦రూపాయీలు ప్రత్యేకించినారు. తత్కాలమే యిక్కడ నుండు మౌల్వీబాజా మొహియుద్దీన్‌గారి గృహమును ౫౦౧౦ రూపాయీలకుకొనియున్నారు. ఆ పాఠశాలను, శ్రీమహారాణీఆదిలక్ష్మీదేవమ్మ బహద్దూరుగారు విజయదశమీపుణ్యాదినమున తెరిచి, ప్రజలను ధన్యుల గాజేసిరి. ఆదినము యిక్కడ స్త్రీల గొప్పసభజరిగెను. గద్వాలలో స్త్రీలది యిదియే మొదటిసభ. ఈసభకు నూర్లకొలది స్త్రీలువచ్చియుండిరి సభజయప్రదముగా జరిగెను! సభతరువాత స్త్రీలకు అల్పాహారవిందుగూడ నొసగబడెను

దసరా కాలిచెండు పందెములు

దసరా ఫుట్‌బాల్‌టూర్నమెంటు ప్రతిసంవత్సరము చిన్నపిల్లలకొరకై జరుపబడుచున్నది. ఈసంవత్సరముగూడ దసరాసందర్భమున యీ టూర్నమెంటు చాలజయప్రదముగా జరిగినది. దీనిలో ఆరుటీములు (జట్టులు)చేరియుండెను. శ్రీ రాజాకృష్ణరాంభూపాల్ బహద్దూరుగారి పోషకత్వంక్రింద జరిగినది. కాబట్టి తుదిదినము శ్రీరాజాగారే బహుమతులను పతకములను గెలుపొందినవారికి పంచి, చిన్నపిల్లలను ప్రోత్సహించిరి. దీనినిజయప్రదముగానడిపించిన శ్రీయుత ఏ. బి. నరసారెడ్డి బి. ఏ. గారు దీని నివేదిక చదివి, శ్రీరాజాగారికి కృతజ్ఞతావందనములనర్పించిరి.

దత్త మహోత్సవము

శ్రీరాజాకృష్ణరాంభూపాల్ బహద్దరుగారిని శ్రీమంతుమహారాణీ ఆదిలక్ష్మీదేవమ్మ బహద్దరుగారు దత్తుతీసికొనిరి. ఇందులకు శ్రీమహాఘన నిజాంప్రభువుగారు తమఅనుజ్ఞనొసంగిరి. యీ దత్తస్వీకారోత్సవము కార్తీకమాసములో గద్వాలలో జరుగనున్నది. ఆసమయమందే శ్రీరాజాకృష్ణరాంభూపాల్ బహద్దరువారిపట్టాభిషేకమహోత్సవముగూడ జరుగనున్నది. యీ మహోత్సవము కార్తీకబహుళపంచమినాడు జరుగనున్నదని ప్రజలు అనుకొనుచున్నారు. దానికిగాను ౫౦,౦౦ రూపాయీలు ఖర్చుఅగునని యు, అప్పుడుదీనసాదలకుగూడ వాగుల భోజనము పెట్టుటకునని యు అనుకొనుచున్నారు. యింగులకై యిక్కడ తగుఏర్పాటులుగూడ గుగుచున్నవి.

ఆర్య సమాజోపన్యాసాలు

కరీంనగరం, అక్టోబరు ౧౨

ఉపన్యాసములు:

ఇంతకుమొదలు స్థానికఆర్యసమాజములో దసరా ఉత్సవములు పోటీలు ఆగిపోయినకారణము తెలిపితిని. ఆసందర్భములో హైద్రాబాదునుండి ప్రచారార్థమై పండిత శ్రీరాంఆనువారు విచ్చేసిరి. పైకారణముచే యిచ్చటినుండి జగిత్యాలకు వెళ్ళి తిరిగి రెండుదినములతర్వాత మళ్లివచ్చిరి. ఆర్యసమాజములో మూడుదినములు ఉపన్యాసములుజరిగెను. మూడవనాడు ప్రేక్షకులధికముగావచ్చిరి వారిలోయువకులు చాలమందిగలరు.

హైద్రాబాదురాజ్యములో ఆర్యసమాజముపైగల అపోహలగురించియు, హిందూమహమ్మదీయ ఐక్యతగురించియు బ్రహ్మచర్యమునుగురించియు, చక్కనివారిద్రికి దృష్టాంతములలో నిరూపించుచుఉపన్యసించిరి. అందుముఖ్యముగా ప్రస్తుతనైతికపతనము, అన్యస్త్రీలపై చేదుదృష్టితో ఏగాచుట, దీనివలన గలుగుచున్న దుష్టస్వభావము, యువకులనిర్వీర్యత, పూర్వికుల వీరత్వము, వారినైతికబలము, వారు అన్యస్త్రీలను “స్వమాత పరమాత”భేదములేకుండా మాతృభావములో మాచుదృష్టాంతములు, శ్రీఛత్రపతి శివాజీ, రాణాప్రతాపసింహ మొదలైన యోధులమహారాజులనే నాపతులు. వారివిజయయాత్రలోతెచ్చి సమర్పించిన చక్కని, అన్యమతజవ్వమలతో జూపినమాతృభావమును చాలబాగుగా తెల్పిరి

వీరిఉపన్యాసములోని దృష్టాంతములలో ముఖ్యమైన మరొకదృష్టాంతముగలదు. అది హిందూముస్లింఐక్యతకు సంబంధించినది. అదేమన, భేరుండమను రెండుతలలు, ఒకే అన్నకోశముగల ఒకపక్షియుండెను. అదిసముద్రతీరమున తూర్పునియుండెను. అప్పుడు సముద్రంలోకొట్టుకొని ఒకఫలమువచ్చెను. ఆఫలము ముందరమూతికిలభించెను అదితినచాలతీపిగనుండెను. కానిఆపండును వెనమూతికేమాత్రమివ్వక తానేతినెను. అదిఅడిగినను ఇవ్వకుండెను. తర్వాత వెనుకమూతివైపుమరొకపండువచ్చెను ఆపండుచాలచేదుగా నుండెను. వినను వెనుకమూతిదానిని తినసాగను ముందుమూతి చెపుపండుతినిన చచ్చెదము తినవద్దనిచెప్పెను కాని మొదలుతనమాట వినలేదనుకోపముతో తనువినుటకూడ తనహక్కుయని తినిఅన్నకోశమొక్కటేయగుటచే రెండుటివాడేచచ్చెనని కోపములోతలంచి హతమొందినట్లు. మనభారతీయులకూడ తగవులాడుచున్నారని ఇట్లేఅనేక ఉదహరణములు తెల్పిరి,

దయ్యములుదొరికినవి

ఇచ్చటికనతిదూరములోనున్న వెంజర్లయను గ్రామములో దయ్యములుచేయుచున్న తమాషాగురించి యన్వేషణజరుగుచున్నదనియు, తర్వాతసంగతి మళ్లితెల్పుదునని మొదలువ్రాసియుంటిని. ఆదయ్యముతే ౯ అక్టోబరురాత్రి సరీపులుగా ఊరిలోని వ్యక్తులెయ్యే దొరకిరి. అదినముతప్పించుకొని పారిపోయిరి. కొన్నిగుడ్డలు, చెప్పలుమాత్రముగొరికెను. మళ్ళి మరునాడు ౯ వ అక్టోబరు సాయంకాలము కొండగుహలో యధాలీతి ప్రసంగముసాగించుటకుగానుప్రవేశించుసందర్భములో కొందరుగ్రామస్థులు పట్టుకొనిరి, ఇద్దరుమాత్రమే దొరికిరి, వారిలోఒకనిపేరు బలిజశంకరయ్య మరొకనిపేరు పెరుకకొత్తకొండ వీరిద్దరిని పోలీసుపటేలు పట్టుకొని నిర్బంధించెను, వెంటనే వదలిపెట్టినాడని తెలియుచున్నది. బహుశః దయ్యముల మహాత్మ్యము సోకియుండును,

హరిజన పాఠశాల

ఇచ్చట ఒకపాఠశాల దాదాపు మూడునెలల నుండి, శ్రీకృష్ణమూర్తిగారిచే నడపబడుచున్నది. నూరు (౧౦౦)అరవైమంది బాలబాలికలకిందవిద్య నేర్పుచున్నారు. శ్రీమూర్తిగారు పైకి హెచ్చింపలేకుండా ఈపీదలకు విద్యాదానము చేయుటవలనే ప్రశంసింపదగినవిషయము, వీరికి పాఠశాలమునకు చాల అభివృద్ధి గాంచునని తమనమ్మకము. కొందరు ఈదినములో మరొక రాత్రిపాఠశాలగూడ నడపుచున్నారు. విద్యార్థులకు ఈరెండుపాఠశాలలలో పలకలు, పుస్తకములు గలవు. ఈపీదలు దీనికి ఖర్చుగూడ భరింపవలెనని యిట్టివారికి స్థానికధనికవర్తకులు తోడ్పడి వారిధనమును సార్థకముగు ఇట్టి పనులయందు ఉపయోగపరచిన దేశాభివృద్ధికి మార్గదర్శకులగుదురు.

అమీనుగారి సొంత ఆజ్ఞలు

(విలేఖరి) కరీంనగరం, అక్టోబరు౧౫

కరీంనగరము తాలూకాలోని రామడుగు పోలీసుస్టేషనుహద్దులో అమీను తనహద్దులోని గ్రామాలలో ప్రభుత్వాజ్ఞ పొందలేదను కారణముచే దసరాపూజలు, శమీవృక్షము వద్దకి గ్రామస్థులందరుకలిసి ఊరేగింపులో పోవుట. నేటుచేయుట మున్నగు దసరాఉత్సవాలుచేయకూడదని ఆజ్ఞాపించినాడు. అన్నిగ్రామాలకు తనచేతిక్రిందఉన్న కానిస్టేబిల్సును, గ్రామాలకు పంపించెను. తత్ఫలితంగా చిరకాలమునుండి ప్రతిసంవత్సరము చేసుకొనుచున్న దసరాఉత్సవాలు పైహద్దులోని సుమారు౧౫గ్రామాలలో ఆగిపోయినవి ప్రజలవిచారానికిపరిమితిలేదు. చొప్పదండిలో దఫేదారు దసరాఉత్సవాలకు సంబంధించినకార్యములో నిమగ్నుడైయుండిన కొత్తకొట్టినాడనికూడ తెలియుచున్నది.

ప్రభుత్వమువారి ఉత్తరువులు పెద్దదినమండి వచ్చుచున్న మతసంబంధమైనఉత్సవాలకు ప్రభుత్వంవారినుండి పొందవలెనవనాజ్ఞ యవసరంలేదని సంవత్సరంక్రింద ప్రకటించియుండిరి కదా! ప్రభుత్వమువారిఉత్తరువు లొకవిధముగా నుంటే క్రిందియుద్యోగులఆమలు కొకవిధముగా జరుగుచున్నది. ఇట్లు ప్రతిఉద్యోగి తనంతటతానే సర్వాధికారినుకొని యిష్టము వచ్చినట్లు నడచుకొనినచోనిక ప్రభుత్వము, ప్రభుత్వపు ఉత్తరువు లు ఉండిచేయునదేమి?

ఒరంగల్ నీటిగొట్టాలు

హైదరాబాదు (దక్కన్)అక్టోబరు ౧౫

ప్రభుత్వప్రకటనలో ఇట్లున్నది: —

౭౦౦౦౦ వరంగల్ పౌరులింతలో శుద్ధపానీయ సౌఖ్యమును అనుభవింపనున్నారు. వరంగల్‌నీటిసప్లయిపద్ధతి మాడేండ్లక్రిందట ఏర్పాటైనది. మొత్తం ౧౫లక్షలఖర్చుతో పూర్తి అయింది ఇంతవరకుఏజిల్లాలోకూడా ఇంతగొప్పపని జరుగలేదు. ఎనుమైళ్ల పొడుపుగల చిన్న కాలువకట్టబడినది. అది పాకాలసాగరు చెరువు నుండి వరంగల్ వరకు కట్టబడింది అప్పుట క్లోరిన్‌మందు నీటిలో కలిపి క్రిముల లేకుండా శుభ్రపరచి గొట్టాలలో విడువబడును. ఇప్పుడు ౮౦ వేలమందికి సరిపోయేనీరు సప్లయిచేయబడును. అవసరంపడినప్పుడు ముందుకాలంలో ఒకటిన్నరలక్షమందికి నీరుసప్లయికాగలదు

దసరాలో హరిజనులపై దాడి

(ఓ.వి)

తా॥ ౫ అక్టోబర్ స్న॥ ౧౯౪౦ ఫసలీ గురువారమునాడు ఆత్రాపుజిల్లా సర్కారుతాలూకాలో ఒంటరామిరెడ్డిగ్రామములో దసరాపండుగనాడు మంగలిరంగయ్య, రుద్రగాని వెంకయ్య, కె-వెంటయ్య, బబ్బూరుకిష్టయ్య, కె-ఈశ్వరయ్య గీరుమొదలగు హరిజనులతో యుద్ధమించి శమీవృక్షసాన్నిధ్యమునకు ఏతెంచిరి. అట్టిశమీవృక్షదర్శనమునేసుకొని మరలవచ్చు సమయములో మార్గమధ్యన కమ్మరిబ్రహ్మయ్య, ఈడిగ బబ్బూరుయాదగిరి అనువారు మాలమాదిగలయుట్టినచో మనకుముక్కలిదారిద్ర్యముని తలచుటకు లేవిరి. తర్వాత గ్రామపట్వారి శ్రీదంటుపల్లి అయ్యపురెడ్డిగారు, వార్తలతగవునని వారివారి నివాసమునకంపి, అనంతరం హరిజనులను తనగృహమునపరప్పించి వారితోభజనచేయించి కొన్నిపాటలుపాడించి వారికి తగినబహుమానములొసగి పంపించిరి, యీమహానుభావుడు హరిజనులు మేలువిచారించుచుందురు.

మంగలిరంగయ్య ౮ సంవత్సరమండి హరిజనులకు విద్యచెప్పుచు అంటుదోషాన్ని తొలగించుచున్నాడు. వీరితో వ్యవహారముచేసుకోకూడదు వీనికిభిక్షము పెట్టగూడదుఅని బ్రహ్మయ్య, బబ్బూరు,యాదగిరి జనులకుబోధచేసిరి. గ్రామపరోహితుడుపిడుబాదనివాసుడు మార్కండేయ బందయ్యశాస్త్రి బ్రాహ్మణుడయినారు గ్రామమువాండ్లతో యీప్రకారముగ మాలమాదుగులను ముట్టునట్లయితే యీపూరి పౌరోహిత్యానికి నేమరాను అని అందరికి ప్రతిపర్చినారు,

"గోండుల గోడు"

గోండులగోడునకుగల కారణములు ఇంతకుపూర్వమువివరింపబడినవి. ఇందులో అధికసంఖ్యాకు లగాహోల్లాన్న వారు మహాసూరావలన బాధింప బడువారే, శేషస్వయంగా పర్యటనసందర్భమున నైర్ మహాసూరాలోనున్న ట్రీగ్రామములను పరంపోకెగాను బంజరుగానుతిన్నట్లుమాచినారు. చూపగలరు, లంచాలు, గ్రామపట్టీయున్నగునవి ముఖ్యాంశములు, ౧౨ రూపాయలువేతనముగల చౌకీదారులు ముగ్గురునిలేక నలుగురిని అరేసిరూపాయలవేతనముపైనుంచుటకుగలశక్తి యెక్కడిదో గ్రహించదగినవిషయము. గోండులుప్రభుత్వముచారితో పోటీకై సమ్మెకట్టినట్లయితే నలుగురికైనిగాక్లీ అవ్వల్ సాహెబుగారి పాదములపై బడి తమకష్టములను దూరముచేయవలసినదనుటకు గలకారణమేమోబోధపడకున్నది. అయితే యీ గోండులు మిలిటరీ శిక్షణపొందినవారా? కారు సైమానిక, సైనికమరియు మిషనరీబలములు లేవు. తుపాకులు మందుగుండుకూడా లేనట్లు వాఙ్మూలములు తెలుపుచున్నవి. ముట్టడించుట ఉపావుగంటకుపైగా అవ్వల్ సాహెబుగారి అజ్ఞతేకుండానే మొహ్సామిన్ మరియు మవ్వము సాహెబు గారిట్లుచేసినవిషయమేనిజమైతే గొప్ప అత్యాచారమేగాక పరుగురేచచ్చినారనువిషయల సందేహాస్పదముగానున్నది. స్థానికాధికారులకు ప్రజలపైన ప్రేమయుండిన యిట్లులోందరపడుటకును, అనర్థమునొడిగట్టుటకును వీలెచిక్కకుండెడిది. గోండులనరెస్టుచేయవలెనను ఉత్సాహములుగల వారైనచో సాహుకారు, రాజగోండులు, స్థానిక ప్రఖ్యాతవ్యక్తుల సహాయముల ప్పకుంటా పు ... మొహ్సామిన్ గారివలె నగరోనెడివారు కానివారికి ట్లునప్పకుండెనుకాబోలు గోండులు సమ్మెకట్టిన వారైనచో ముట్టడింపబడుటకును, మైదానములో గుమిగూడుటకునువీలేయుండకపోయెడిది. ఒకమాసముకొవచ్చినను తక్కినసాహాలమ్ (వముల పేర్లుబహిరంగపడకుండుటకు మేమైనవిశేషము ఉండవచ్చును. అట్లు వెల్లడించుటకును మేము మాహాదానూపనపేర్లను వెల్లడించుటబాగుండును స్థానికాధికారులు ఆడినదేఆట పాడినదేపాట అన్నట్లయితే ముందుమాగతికూడా యేమికానున్నదో! మాలో ప్రభుభక్తి, దేశభక్తి యెంతయుండినను మాకును, స్థానికాధికారుల అడుగులకుమడుగులొత్తక వారిసర్కాయిషీలకు తామీల్ చేయక నిలుచుండకుండినచో గోండులగతియే సంభవించకతప్పదేమో! నేనుస్థానికాధికారులపైన ఈర్ష్యాద్వేషములనుగలిగిఇట్లువ్రాయుటలేను యథార్థమెంతమట్టుకు దాగియుండగలదు వేదయే ఉదయామయులును ప్రజానురంజకులైనట్టి మ.ఘ.వ. నైజాం ప్రభువరేణ్యులవారు తక్షణమే ఒకని ప్పక్షిక కమిషన్ ద్వారాయదార్థమును గ్రహించితగు న్యాయమునుచేకూర్చి కన్నబిడ్డలవలెమమ్ము కాపాడెదరుగాక.

ఇట్లు,
జే. యస్. గుప్త.

రోడ్డుకై మొఱ

(స్వ. వి.)

చండూరు, అక్టోబరు ౧౬

ఈ గ్రామము ఆత్రాఫుబల్దా, గ్రాలో చేరినది నల్లగొండకు పడమరగా ... మైళ్ళు ... ఈ గ్రామము మంచి వ్యాపారకేంద్ర మనవచ్చును గృహసంఖ్య పన్నెండువందలకు మించి కలవు. మొగ్గములు మూడువందలవరకు గలవు ఇక్కడినుండి ఇండియాకు అత్తలగూపాయుల వరకు ఖద్దరుఎగుమతిఅగుచున్నదట. ఖద్దరులో జరీశాలువలు, జరీధోవతులు మొదలగునవి చాలానునుపు, అందముగా తయారగుచున్నవి.

ఇక్కడ నూలు మొగ్గములుఏడువందల వరకు గలవు. ఇక్కడ వ్యాపారస్థులందరు హైదరాబాదు, నల్లగొండలనుండి సరకులు తెచ్చుచుందురు. కానిఇక్కడికి మోటారుపోవడానికి దారి లేదు. బళ్ళు బండ్లుపోవలెయునంటె నల్లగొండనుండి చుట్టుతిరిగిఇరువైఐదుమైళ్లు పోవలసివచ్చుచున్నది అంతచుట్టుతిరిగినా ఎన్నో బండ్లు బోర్లబడుచుండునట. ఈ గ్రామమునకు రోడ్డులేకపోవడముచేత వ్యాపారమునకు చాలాలోటుకలుగుచున్నదనవచ్చును. ప్రభుత్వమువారునల్లగొండనుండి రోడ్డువేయించినయెడల అక్కడి వ్యాపారాభివృద్ధి కాగలదని నా దృఢ విశ్వాసము.

బాలసరస్వతీ గ్రంథాలయము

పై పేరుతో కొన్ని సంవత్సరములక్రితము గ్రంథాలయము స్థాపించుకొనిరి అందులో రామువందలవరకు ఆంధ్ర గ్రంధములుండెనట కొన్నిదినములు దిగ్విజయముగానడిచినతర్వాత కార్యకర్తలలో బహునాయకత్వముప్రబలి గ్రంథాలయమునుమూసివేసిరట

సాత్వికపూజ

కరికొండ అబాను ౧౫

ఈ గ్రామము సూర్యాపేట తాలూకాలోనిది. ఇచట విజయదశమినాడు యీ యుద్ధపూజాసందర్భమున సుమారు ౩౦ గొర్రెపిల్లల నరుకుట జరుగుచుండెడిది, కాని ఈ సంవత్సరము, శ్రీపండిత గుడదేవు సిద్ధాంతరత్న గారు సమయమునకువచ్చి శ్రీ దేశముఖు గార్లతో సత్కవిద్యార్థంగా మను బలినాపివేయుటకై ప్రార్థించిరి. పండితు అవారి ఉపన్యాసమువిని కొంతవడి తంకొనమాధాన మొనర్చి జంతుబలి ధర్మవిరుద్ధమనిఎరింగి, హింసారహితముగా దసరా ఉత్సవముజరుపుటకు శ్రీదొరగారితో తమభావము నేకగ్రీవముగా వెల్లడించిరి. సర్వజనాభిప్రాయానుసారము అహింసావిధినసరించి శాంతియుతముగా దసరా ఉత్సవము జరుపబడెను.

సనాతనులలోని లొటారము

బహిరంగసభలో బయటపడింది

దాచూరు, అబాను ౧౭

ఈ గ్రామముఅందోలు తాలూకాలోచేరినది గ్రామపురోహితులగు శ్రీయుత సంగమేశ్వరసిద్ధాంతిఅన్నచే బ్రాహ్మణులు, వారిసహోదరుడు పుత్రులు బంధువు మరియు ఇతరముగ్గురువైశ్యులు కలిసి యెవరికితెలియకుండ సిద్ధాంతిగారి అధ్యక్షతక్రింద సనాతనసంఘసభ ఏర్పరచిరట, గ్రామ అమాయకప్రజలను మోసపుచ్చి బాల్యవివాహప్రయత్నమై ఇల్లిల్లుతిరిగి సంతకములుగైకొనినారు.

శారదాబిల్లు ఆమోదము

౭ అబాను ౧౩౫౦ ఫ॥నాడు స్థానిక సచ్చిదానందాంధ్రగ్రంథాలయమందు, పి. రామారెడ్డి అధ్యక్షతక్రింద శారదాబిల్లు ఆమోదమునకై సభ జరుపబడెను. సభలో పైపేర్కొనిన శ్రీసంగమేశ్వర సిద్ధాంతిగారుకూడా పాల్గొనిరి. పండిత సాంబమూర్తి సిద్ధాంతరత్నముగారు బాల్యవివాహము నిషేధము చేయుమ వాటికప్రమాణములు యిట్లుతెలిపిరి.

ఏశాస్త్రమైనాకాని జాతియేకాని ఉన్నత దశలో ఉండవలెనంటె ఆదేశము వనయువకులపైననే ఆధారపడియుండును అందుకు ఉత్తమ సంతానముపొందుటకై బ్రహ్మచర్యేణ కన్యా యువానం విందతేపతిమ్॥అథర్వ॥కాం॥౧౧. ప్ర౫ అ, ౩ మం ౧౮॥ ఈమంత్రముయొక్క అభిప్రాయమేమన బ్రహ్మచారిణి ఉత్తమశిక్షను పొంది సంపూర్ణయువావస్థయందు తినకుప్రియుడును విద్వాంసుడును సదృశ్యుడునగు పురుషునితో వివాహమాడవలయునని వేదభగవాను అజ్ఞ గలదు ఈ బాల్యవివాహములవలననే హిందూసమాజములో పోయినభారత ౧౯౩౦ జనగణన ననుసరించి మనదేశములో విధవలసంఖ్య ౨౬౬౦౦... మొత్తమున్నారు అందులో ౩౪౫౭ పసిపిల్లలు పాలుత్రాగునోటిలో పండ్లులేనివిధవలున్నారు ౧౧౮౭౩ ఐదు సంవత్సరములలోగ వివాహమైన విధవలున్నారు.

తర్వాతసిద్ధాంతిగారుకేచి (అష్టవర్షాభవేత్) అనుశ్లోకమే శాస్త్రప్రమాణమనిచెప్పిరి మరియు డాక్టర్లువచ్చి మనపిల్లలఅంగాలు పట్టిపట్టిపరీక్షచేస్తారు. మాతాతచిన్నప్పుడే వివాహమాడినాడు. మా నాయినఅట్లే నేనున్నూ అట్లేఅని సంగమేశ్వరశాస్త్రిగారు ఒక చిన్న లెక్చరుకొట్టినాడు

పిమ్మట పళ సాంబమూర్తి సిద్ధాంతరత్నంగారు సిద్ధాంతిగారియొక్క విచారములకు సంతోషపూర్వకముగా ఇట్లుసమాధానమొసగిరి.

మీరు చదివినశ్లోకము శాస్త్రప్రమాణముగాదు "ఏకత్వ జాథవేద్గౌరీ ద్వితీయ నేయంతు రోహిణీ త్రితు బాసాధవేత్కన్యా హ్యాత ఊర్ధ్వంరజస్వలా"

పుట్టినక్షణముననే గౌరియగును ౨ వక్షణమున రోహిణి ౩వక్షణమున కన్యయగును అప్పుడు వివాహము ఏలచేయరాదు? శ్రుతులందు ఇట్లువ్రాసినాడు

ఊనషోడశవర్షాయాను ప్రాప్తఃపంచవింశ౪౦॥ సుశ్రుతశరీరస్థానే అ॥౧౦ శ్లో॥౪౩

జాతోవాన చిరంజీవే జ్జీవేద్వాదుర్బలేంద్రియః॥ సుశ్రుతశరీరస్థానే అ॥౧౦ శ్లో ౪౭

౧౮ సంవత్సరములవయస్సు తెలుసుకొనుటకై జన్మపత్రముండవగఅదు మరియు పోలీసుశాఖలో జన్మతేదిఉండగలదు. అవసరమున్నచో స్త్రీడాక్టర్లే పరీక్షించగలరు స్త్రీలపరాధకమన్నటికి కాజాలదు.

అడవికి బాలికలు పనికివెళ్లిన ధర్మభ్రష్టత్వమని ఆక్షేపకశాస్త్రిగారు దూషించినారే ప్రతిమగవారికిగూడ భార్యాపిల్లలుండగలరు. యెవరేగాని అమానుష్యకృత్యములుచేసినట్లుఅయిన గొర్నమెంటువారి శిక్షకు పాలగుదురు స్త్రీపురుషులయిష్టములైన వివాహముకొనిరాకపోని యెవరయేమిచేయలేరు.

ఇట్లు సమాధానపరచినపిదప అధ్యక్షులవారు బాల్యవివాహము నొప్పుకొనువారు దయచేసి చేతులెత్తుమనిన యెవరుగూడ చేతులు ఎత్తలేదు తర్వాత శారదాశాసనమును ఒప్పువారు చేతులెత్తుడనిన బహుసంఖ్యతో చేతులెత్తి, సంతోషపూర్వకముగా కరతాళధ్వనులు పెట్టిరి సభ ముగింపబడెను.

ఇట్లు
వి. కిషన్‌రావు
ప్రధానకార్యదర్శి, దాచూరుశాఖ ఆంధ్రయువకులు, జిల్లా మెదక్,

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర ఆశ్వీయుజ బ॥ ౭

గురువారము

సాంకేతిక వైజ్ఞానిక పదములు

యూరోపు అమెరికా ఖండాలలో సైన్సు అభివృద్ధి అయినది. సైన్సు అను పదాన్ని మనము విజ్ఞానశాస్త్రము అని వాడుకొనుచున్నాము. ఈ విజ్ఞానశాస్త్రము మూలాననే విద్యుత్తు, ఆవిరియంత్రాలు, మోటారుయంత్రాలు, రైళ్లు, విమానాలు, మారణవస్తువులు అనగా లోకాభివృద్ధికి లోకవినాశనానికి పనికి వచ్చే వస్తువులన్నీ సిద్ధమగుచున్నవి.

అతిప్రాచీన కాలంలో ప్రపంచానికి మొట్టమొదట విజ్ఞానశాస్త్రంలో భిక్ష పెట్టినది హిందువులు. హిందూవిజ్ఞానులు వ్రాసిపెట్టిపోయిన రేఖావిగణితాలిఁకను పాశ్చాత్యు లిప్పుడిప్పుడుకూడా క్రొత్తగా కనిపెట్టుచున్నారు. వృక్షశాస్త్రము లో హిందువులు పూర్వముకనిపెట్టినదానినే జగదీశ చంద్రబోసు యంత్రమూలముగా విశదీకరించెను. రసాయన శాస్త్రం భారతీయాయ్యులే మొదటకనిపెట్టిరి. క్రీ. శ. ౧౨ వ శతాబ్దములో అనగా సుమారుఎనిమిదినూర్ల సంవత్సరాలక్రిందట భోజుడనురాజు విమానాలను చలనయంత్రాలను చేయుపద్ధతులను మరి యిట్టివి నూర్లకొలది విజ్ఞానవిషయాలను కనిపెట్టి యొకగొప్ప యుద్గ్రంథమును వ్రాసియుండెను. ఉత్తగా వ్రాయుటయేకాదు తాను స్వయముగా విమానాలను చేసి గాలిలో ఎగిరించి నడిపించి నిరూపించినాడు. ఈ విషయాన్ని యెవ్వరైనా నమ్ముదురా! మేము పుక్కిటి పురాణం చెప్పుచున్నామని మమ్మును పూర్వాచార పరాయణులక్రింద ప్రాతకాలం మూర్ఖవిశ్వాసాలు కలవారిక్రింద కట్టివేస్తారేమో. సుమారు ౨౦ఏండ్లక్రిందటనే బరోడా సంస్థానంవారు ఈ భోజరాజ విరచితమగు "సమరాంగణం" అను ఉద్గ్రంథాన్ని ముద్రించిన దెంతమంది నేటి నూతన పండితులకు తెలియును!

ఈవిధంగా ప్రాచీనార్యులు రసాయనాది శాస్త్రములను, వైద్యములను, వృక్ష జంతుశాస్త్రములను, జ్యోతిష నక్షత్రశాస్త్రము నానాముఖములుగా అభివృద్ధి [illegible]చియుండిరి. కాని సుమారు ౧౦౦౦ సంవత్సరాలనుండి వారి విజ్ఞానం గోష్పదమాయెను

[illegible] ౨౦౦ ఏండ్లనుండి యూరోపుఖండంలో విజృంభించెను. విజ్ఞాన శాస్త్రము [illegible] అసాధారణాభివృద్ధి [illegible]దెను. దానితో [illegible] సాంకేతిక పదజాలము సృష్టించ[illegible] [illegible] [illegible] [illegible] ఈ సాంకేతిక పదాలన్ని [illegible] [illegible] భాషలలో [illegible] [illegible] [illegible] హిందూస్థానములో ఇంగ్లీషు [illegible] ఇంగ్లీషు పాఠశాలల నేర్పాటు [illegible] [illegible] తర్వాత వారిసైన్సులనుకూడ [illegible] చెప్పించుట కేర్పాటుచేసిరి. కొన్నిసంవత్సరాలనుండి దేశీయభాషలలో విద్య చెప్పించు ఆందోళనములు జరిగెను. తత్ఫలితముగా ఇప్పుడుహిందూస్థానమందన్ని ప్రాంతాలలో మెట్రిక్ వరకు ప్రధానంగా ప్రాంతీయ మాండలికభాషలో విద్య చెప్పించబడుచున్నది. అట్టిచో సైన్సులలో నిసాంకేతిక పదాలకు ఆయాదేశీయ భాషలలో సమానమగు పదములను కల్పించుటకై పతిభాషవారును తమకు తోచినట్లుగా కృషిచేసి యేదోవిధముగా ఏర్పాట్లు కొంతవరకు చేసుకొన్నారు. మన ఆంధ్రులును విజ్ఞానచంద్రికా గ్రంథమండలి స్థాపించిన నాటినుండి దూరదృష్టిగల ఆధునికాంధ్ర విజ్ఞానయుగ కర్తలగు కొమర్రాజు లక్ష్మణరావుగారి యాజమాన్యములో కొన్ని విజ్ఞానశాస్త్రగ్రంథాలను తెనుగులో వ్రాసిరి. అటుతర్వాత కొన్నిగ్రంథాలు "పారిభాషిక నిఘంటువులు" అనుపేర ముద్రింపబడెను. మద్రాసుప్రభుత్వమువారును ఒక పండిత సంఘాన్ని ఏర్పాటుచేసి అన్నిశాస్త్రాలలోను పారిభాషిక పదాలకు తెనుగులో సరియగు పదాలను ఏర్పాటు చేయించి కొన్ని సంవత్సరాలక్రిందట ముద్రించియుంచినారు. అని మద్రాసు ప్రభుత్వ ముద్రాలయములో అమ్మకము గూడ అగుచున్నవి.

ఇది యిట్లుండ హైద్రాబాదు ప్రభుత్వమువారు ఉస్మానియా ఉర్దూ విద్యాపీఠమును స్థాపించి ఉర్దూలో విజ్ఞాన పదాలను సృష్టించినారు. అవియే యిప్పుడచ్చట విద్యాపీఠకళాశాలలలో వాడుకలో పెట్టబడియున్నవి. అయితే ఆంధ్రములో చేసిన పరిశ్రమకును, ఉస్మానియా తర్జుమాశాఖవారు చేసిన పరిశ్రమకును ఏమియు సంబంధములేదు. తెనుగువారి పారిభాషికములలో తెనుగు, సంస్కృతము, తప్పితే ఇంగ్లీషు పదాలున్నవి ఉస్మానియావారి పారిభాషికాలలో పార్సి, అరబీ, ఉర్దూపదాలే యున్నవి

మద్రాసు ప్రభుత్వమువారు [illegible] తేకీనారు మద్రాసురాజధాని లోని దేశభాషలలో ప్రాథమిక విజ్ఞానశాస్త్రములకు [illegible]శాస్త్రములకును సంబంధించిన సాంకేతిక పదములకు అన్నిభాషలలోను ఒకేవిధముగా నిర్ణయించుటకు [illegible] సూత్రములను అవలంబింపవలయునో [illegible]రించుటకై ఒక ఉపసంఘ[illegible] నియమి[illegible]యుంచిరి. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

కొన్ని [illegible]క్రిందట [illegible] [illegible] [illegible] [illegible] [illegible] భారతదేశీయ భాషలన్నింటిలో [illegible] విజ్ఞానపదజాల [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

కొంత వరకు చర్చచేసుకొని వెళ్ళిపోయినారని తెలిసెను. కాని యేమిజరిగినదో తెలియదు?

ఈ కాలపు వాతావరణములో ఒకే పదజాలము యావద్భారతావనికి సరిపడదు. ఉర్దూవాదులకు అరబీ పార్సీ వ్యామోహము తప్పదు. వారికి ఉస్మానియా పంథయే సరియైనదిగా నుండును. తక్కినవారు హిందీని, ఇతర భాషలను, సర్వులునారందరును సంస్కృత ప్రాముఖ్యతను ఒప్పుకొందురు. నాటికి దానితో మిళితమగు పదజాలము [illegible] గ్రాహ్యమగును. ఈ పద్ధతికే తు[illegible] [illegible] [illegible] [illegible] [illegible]

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ వార్షికోత్సవము

సవరణ

హైదరాబాదు ఆజారు ౧౩

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయముప్ప కప్పు బాగుచేతఇంకా పూర్తికానందున ౩౯ వ వార్షికోత్సవము ఇదివరకు ప్రకటింపబడిన తేదీలకుబాకులు ౪-౫-౬ నవంబరు తేదీలలో నిలయప్రభవనమున జరుగును

కార్యక్రమము

సోమవారం ౪ వ నవంబరు సాయంత్రం ౫ గంటలకు అధ్యక్షులు శ్రీశెట్టిసెంటుకర్నలు టి. శంకరశాస్త్రిగారు ఐ.ఎం.ఎస్

౧ ప్రార్థన ౨ కార్యదర్శినివేదిక ౩ అధ్యక్షుని ఉపన్యాసము ౪ సంగీతము అంత్యాక్షరపు పద్యములపోటీ ౫ మహాజనసభ,ఎన్నికలు (సభ్యులకుమాత్రమే)

కవిసమ్మేళనము

మంగళవారం ౫ వ నవంబరు సాయంత్రం ౫ గంటలకు

అధ్యక్షులు శ్రీశిరోమణి సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారు

బుధవారం ౬ వ నవంబరు రాత్రిఎనిమిదిగంటలకు కూచిపూడిభాగవతుల ప్రదర్శనము

ఆంధ్రమహనీయులందరునిచ్చేసియు కవులందరును తమతమరచనలను తెచ్చిచదివియు కవిసమ్మేళనమును జయప్రదముగా నిర్వహింపచేయు, ప్రార్థన మహాజనసభలో సభ్యులుప్రవేశపెట్టదలచిన తీర్మానములను కార్యదర్శికి ౯ వ నవంబరు నాటికి అందచేయవలయును.

రా. సత్యనారాయణ
గౌ. కార్యదర్శి

ఆంధ్ర యువతీమండలి

హైదరాబాదు(దక్కన్) ఆజారు ౧౩

హైద్రాబాదు ఆంధ్ర యువతీమండలివారు తమమండలియొక్క వార్షికోత్సవాన్ని ౨౬. ౨౭ అక్టోబరు తేదీలలో చేయుచున్నారు. రెడ్డి హాస్టల్ భవనములో కడపజిల్లాబోర్డు అధ్యక్షురాలైన శ్రీమతి కే రామసుబ్బమ్మగారి అధ్యక్షతలో చేయుచున్నారు. స్త్రీలు పురుషులును, నాయకులును, పండితులును, విదుషీమణులును స్త్రీ సమస్యలను గురించిన ఉపన్యాసా లిచ్చుచున్నారు. రెండవదినము కేవలము స్త్రీలకే ఏర్పాటైనది. బాలికలనాటకప్రదర్శనమున్ను గానము తదితర వినోదాలున్ను జరుగును.

రెండురోజులలోను సాయంత్రము ౪½ గంటలకు కార్యక్రమము ఆరంభమగును

కృతజ్ఞత

హైదరాబాదు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సంవత్సర ప్రభుత్వనివేదనను కృతజ్ఞతతో స్వీకరించినాము.

యుద్ధనిరోధం- విచారణ

హైదరాబాదు(దక్కన్), ఆజారు ౧౩

ఖమ్మంమెట్టులో కొన్ని మాసాలక్రిందట కొందరు యుద్ధప్రతికూలప్రచారాలు చేసిననేరంలో అరెస్టుఅయియుండిరి వారిలో ఇప్పుడు అయిదుగురిపై విచారణజరుగనున్నది. ఆఅయిదుగురెవరనగా వీరభద్రం, పల్లిచిన్నకిష్టయ్య, కొండపల్లికొటయ్య, బోరంవీరయ్య, వెంకయ్యఅనువారు. వీరిని స్పెషల్ మెజస్ట్రేటుఅయిన సయ్యద్ మహమ్మద్‌వస్తగీర్ అనువారు హైద్రాబాదు రక్షణాశాసనం సూత్రం ౨౩ క్రింద విచారించుచున్నారు.

పోలీసుకథనప్రకారం వీరు "సోషలిస్టుపార్టీ" వారట. వీరి సంఘముపేరు యువజన సంఘము. అది ఖమ్మంలోస్థాపితం. వీరుగతేడాది, సప్టెంబర్ లో (అనగా నాలుగునెలలక్రిందట) బ్రిటిషువారికి యుద్ధసహాయం చేయవద్దండి అని ప్రజలకు బోధచేసినారట. ఖమ్మంలో నానాప్రాంతాల లో గోడలపైఅతికించుటకు గోడపత్రాలను పంచిపెట్టినారట.

కేసుయొక్క ప్రారంభకలాపము జరిగింది. లోకుసాక్షుల విచారణకై అక్టో ౨౧వ తేదిని నాడు ఏర్పాటుచేసినారు.

అనాథవిద్యార్థి గృహం

హైదరాబాదు(దక్కన్), ఆజారు౧౩

ఈక్రిందివారు హైద్రాబాదునగరంలో శాంబాగులోని పైగృహానికి ఈక్రిందివిధంగా చందా లిచ్చినారు.

పాండురంగ శివరాందేశ పాండ్యే-౧౦రూ, పాండురంగవిఠల్ మార్డీకర్ ౧౦రూ, డా.సాలి గ్రాం-౨రూ, అంగ్రసమాజసభవారు ౫౦రూ, రాజారామదేవరావు బహద్దరు గారు ౧౦౦రూ, మార్తాండరావుగారు గోస్వామి మహేశ్వరగిరి ౫౧రూ,

సూర్యాపేటలో మార్కెట్టు

హైదరాబాదు(దక్కన్), ఆజారు ౧౩

వ్యవసాయ మార్కెటు శాసనము రొక్కము దవసూత్రము ననుసరించి సూర్యాపేటలో ధాన్యముకొరకుగాను మార్కెట్లను స్థాపించినారు. సూర్యాపేట తహశీలునుండి చుట్టు ౫ మైళ్ల పర్యంతం ఈ శాసనం వర్తించును.

౧౫,౦౦౦ రూ॥ దొంగతనము

హైదరాబాదు (దక్కన్) ఆజారు ౧౩

హైద్రాబాదునగరంలో అబిదురోడ్డువద్దనుండు తారాచందు బంగారువర్తకుల దుకాణములో ౨౫అక్టోబరు ౧౨తేదిన, రాత్రి దొంగలుపడి ౧౫,౦౦౦రూపాయీల విలువగలసొత్తులను దొంగిలించినారు. దొంగలజాడను పోలీసువారింతవరకున్ను తీయలేదు. ఈదుకాణము పోలీసువారికు ౧౦౦అడుగులలోపలనే యున్నది.

దొంగల జాడతీసేవారికి ౫౦౦రూపాయీల ఇనాముఇత్తుమని తారాచందు దుకాణంవారు తెలుపుచున్నారు

దొరికినవి

రూ. ౧౧౦ల చెక్కులురెండు

ఎవరోపోగొట్టుకున్న విరెండు చెక్కులుదొరికినవి [illegible]. ౧౦౦లకును, ఇంకొకటి కేవలము ౧౦లకును [illegible] ఇంపీరియల్ బ్యాంకుపై వ్రాయబడినట్టివి రెండింటికిని [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ౧౦లదానిపై ౧౨-౧౦-౧౯౪౦ తారీఖున్నది. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] D-౨౦౩౮౫-౭ నెంబర్లు గలవు. పోగొట్టుకున్న తనుదేవరో రుజువుచేసికొని ఈక్రిందివారివద్ద ఆచెక్కులను పొందవచ్చును.

టి. హనుమంత రామారావు,
వేగంపేట లాల్‌దర్వాజా
[illegible] రోడ్ [illegible] [illegible]

గృహపరిశ్రమలు నేర్పుట

హైదరాబాదు(దక్కన్) ఆజారు ౧౩

[illegible] వేట్ ఛామామ్‌గారు స్త్రీలకు [illegible] [illegible] అనగా కుట్టుపనులు మొదలగు స్త్రీ [illegible] నేర్పుటకు ఏర్పాటుచేసినారు పని బాగా జరుగుచున్నది. పర్దా స్త్రీలకు మంచి ఏర్పాట్లు కలవు. ఈసంస్థ పేరు మహిళా నవజీవన సేవామండలి. ఇది సుల్తాను బజారులో నున్నది

హైద్రాబాదు బజారు ధరలు

తేది ౧౯-౧౦-౪౦ హి

పల్లా ౧కి ౧౨౦ సేర్లకొలతకు.

గవర్నమెంటు తూకము.

బియ్యము	పల్లా ౧కి ధర		
	రూ	అ	పై
కిచిడీసాంబర్లు	౧౯	౯	౦
సంబర్లు	౨౦	౦	౦
ఢిల్లీభోగాలు	౧౫	౧౨	౦
రాంసాగర్లు	౧౫	౬	౦
పానగ్రాం	౧౫	౮	౦
అర్కాటి	౧౫	౮	౦
కోవామణి	౧౩	౧౨	౦
బుడుములు	౧౪	౦	౦
కేశావరి	౧౪	౮	౦
గోధుములు	౧౩	౪	౦
బన్సీ	౧౯	౯	౦
అమ్మకీ	౧౩	౪	౦
పోజియా	౧౨	౦	౦
ఎర్రగోధుములు	౧౩	౧౬	౦
జొన్నలు	౯	౪	౦
తెల్లజొన్నలు	౯	౪	౦
పచ్చజొన్నలు	౩	౪	౦
మడికట్టుజొన్నలు	౫	౮	౦
శెనగలు	౧౩	౧౨	౦
కందులు	౯	౦	౦ నుంచి
	౧౧	౮	౦ వరకు
మినుములు	౧౨	౪	౦
పెసలు	౧౨	౬	౦
సజ్జలు	౩	౮	౦
కొర్రలు	౩	౪	౦
పప్పు			
శెనగపప్పు	౧౩	౮	౦
కంది ,,	౧౫	౦	౦
పెసరపప్పు ,,	౧౯	౦	౦
పెసర ,,	౧౩	౧౨	౦
మినుప ,,	౧౫	౦	౦
ఉలవ ,,	౧౫	౮	౦
బెల్లము	౧౨	౯	౦
ఉప్పు	౧౨	౦	౦
ఉల్లిగడ్డ	౩	౪	౦
తెల్లచక్కర	౧౨ నుంచి ౨౦ వరకు		
దక్కను మానుకు (౪౦ సే)			
జావా ,, ,,	౧౪	౦	౦
బొంబాయి ,, ,,	౧౩	౧౪	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦
నిజామాబాదు ,, ,,	౧౩	౧౨	౦
ఎర్రచక్కెర ,, పల్లా	౧౬	౨	౦
దర్గాచక్కెర ,, (౪౦ సే)	౧౬	౧౨	౦
ఎల్లిగడ్డ ,, ౧౨ సే	౩	౧౨	౦
అల్లం ,, ,,	౨	౪	౦
మానాము ౧౨ సే			
కొత్తిమ్మెరసూనె	౪	౯	౦
కుసుమనూనె ,,	౩	౪	౦
నువ్వులనూనె ,,	౩	౧౨	౦
వేరుసెనగనూనె ,,	౨	౧౪	౦
ఘంటీనూనె ,,			
కిరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧కి			
నెయ్యి దినుసుము ౪౦ సే			
బిదరునెయ్యి ,, ,,	౪౨	౦	౦
తెలంగాణా ,, ,,	౪౦	౦	౦
వనస్పతి డబ్బా ౧కి	౧౧	౨	౦
బంగారు తు ౧కి	౫౦	౯	౦
వెండి ౧౦౦ తు	౬౧	౦	౦
తు ౧కి	౦	౦	[illegible]
గినీ ౧కి [illegible]	[illegible]	[illegible]	[illegible]
నారింజ			
పోలీసు ప్లాస్టు	౧౬	౬	౦
[illegible] పోలీసు	౧౬	౧	
[illegible]	బస్తా ౧౧	౪	౦
కేసరిని	౫	౪	౦
మనిషి బస్తా ౧కి	[illegible]	౪	౦
పప్పు బస్తా ౧కి	౧౨	౦	౦

గమనిక: —

౧. ధరలు వీలైనంతవరకు సరియైనవిగా తెలుపుచుందుము ఆయినను ఏమైనపొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులుకారు.

౨. నగరాలలో జిల్లాలలో వ్యాపారపు పేటలలోని నొప్పవర్తకులు తమధరలు ప్రకటనలు మాపత్రికలో వేసికొనిన దాని వ్యాపారానికి మంచి ప్రచారము కలుగును.

సనాతన మహాజర్ల దసరా పద్యములు

మహాకవి పండిత శ్యాస్త్రి విరచితము

౧

శ్రీరస్తు విజయోస్తు। దీర్ఘాయురస్తు
స్వస్తి వాహనమస్తు। సర్వాశుభ మస్తు
మనమందరమును మంచి। మెప్పుమాన్యములు
ఇండ్లువాకిండ్లన్ని। యింపుగాగలిగి
ధన ధాన్యములు గల్గి। తగు తేకుండ
పుత్త్రులును పౌత్త్రులును। పొలుపొంద గాను
తాతముత్తాతల। తరములానుండి
అన్ని సౌఖ్యములను। అనుభవించాము
ఇష్టమైనట్టుగా। ఎపుడంటె అపుడు
పిల్లలకు కొడుకులకు। పెండ్లి చేశాము
ఏడాగి ఇళ్ళని। ఆడపిల్లలకు
పెండ్లిండ్లు చేయించి। పేరుపొందినము
బాసికం తో పిల్లకు। బాగుగా గట్టి
పొల్లాగు పిల్లలను। పొన్నచేర్చాము
పదియేండ్లు నిండని। బాలుణ్ని మనము
పెండ్లికొడుకు—గ చేసి। పిల్లతో కూడ
మేళతాళములతో। వేళ వేళలను
నాగరీకముగ ఊరే। రేగించినాము
మనను వద్దన్నట్టి। మానవుడు లేడు
మానుడీపరియన్న। మాటే ది లేదు
అట్టి ఆనందాన్ని। అనుభవించాము
అంతకంటె ను గొప్ప। ఆనంద మేది?

*   *   *

౨

ఏమి గ్రాచారమో॥ ఎట్టయాగిడెనో
పాడుకాలము నేడు। దాపరించింగి
కొందరికి దుర్బుద్ధి। యెందుకో పుట్టె
వారెవ్వరని మీరు। పేరడుగవద్దు
పాపాత్ము లైనట్టి। వ్యాపారియొకడు
పెద్దఆచారాల। రద్దన్న యొకడు
నేటికేయిద్దరు। పోటుబంట్లయిరి।
నిష్ఠనీమము శాస్త్రు। నియతి యేలేని।
తమహా పురుషులే। ఇద్దరును చేరి।
ఒక చిత్తు ఖానూన। ఓర్పుతో చేసి,
సరగున శాసన। సభవారికదకు।
పంపినారట వారి। పనిపట్టవలెను।
పద్నాలుగేండ్లలో। పసిపిల్ల పెండ్లి।
పద్దెనిమిదేండ్లలో। పసివాని పెండ్లి।
చేస్తి మా శ్రైదులో। శేస్తారంట
చేస్తి మా ఖర్మాని। చేస్తారంట
మనసనాతనధర్మ। మతమెంత ఘనమో।
మనశాస్త్రములకంటె। మంచిదింకేది
పసిపిల్ల పెండ్లిని। స్మృతి వ్రాయలేదు
కన్న స్వాదేపుస్తె। కట్టించవచ్చు
ప్రాప్యంముంటె మొగుడు। బతికుండవచ్చు
చచ్చినా ఆదితాను। చచ్చునందాక
విధవగాయె తేనేమి। కులసంఘమునకు
ఇంతచక్కని నీము। మెట్టసైనకలదా
పిల్లలనమ్మాటు। తల్లిదండ్రులకు
తప్పువిధించునా। ధర్మశాస్త్రములు
వరశుల్కములవల్ల। పదివేలకొనిన
తప్పువిధించునా। ధర్మశాస్త్రము
మనసనాతనధర్మ। మతమెంత ఘనము
మనశాస్త్రములవిరు। మార్చుతారంట
సంఘసంస్కారాలు। జరుపుతారంట
ఎందాము లేవిరి। శూరత్వ మెంతో

*   *   *   *

మోటారు అమ్మకము

ఒక ఫోర్డు మోటారుకారు సెడెర్ బాడీ 1932 మాడల్ ది అమ్మకమునకు తయారుగా యున్నది- యీ మోటారును గురించిన విషయములను తెలుసుకొన్నట్లయినచో ఆశ్చర్యము కలుగును- ఏమన యిదిపూర్తిగా కొత్తదిగా యున్నది- 4500 మైళ్ళు మాత్రమే నడిచినది- యింతే గాక దేహాతునందలి చెడ్డరస్తాలయందు నడచుటకు ఫోర్డు మోటారుతో సమానముగా యితర రకములేవియు పనికిరావు ఈమోటారును కొన్న వారు అత్యంతసంతోషమును పొందెదరు- వివరములకు-

"రాహత్ కద" మహల్లు, కట్టెలమండి, హైదరాబాదు-దక్కన్-

పత్రికా సమీక్షాపంచం

గ్రామస్వరాజ్యం

సంపాదకులు: టంగుటూరి ప్రకాశం పంతులు సం॥ చందా రెండురూపాయిలు. వెలువడుస్థలం ప్రకాశం భవన్. గోపాల్గాను గుంట్లు మాంటురోడ్డు మద్రాసు

